క్లుప్తంగా

కలెక్టర్ అభినందన



మహేష్‌ను సత్కరిస్తున్న కలెక్టర్

ఖమ్మంరూరల్: మున్నేరు వరదల సమయంలో బాధితులకు అండగా ఉంటూ పని చేసినందుకు మండలంలోని రాజీవ్‌గృహకల్పకు చెందిన ఏనుగు మహేష్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మహేష్ సేవలను గుర్తించిన కలెక్టర్ ఆయనను శాలువాతో సత్కరించారు.

విద్యార్థినికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పువ్వాడ

ఖమ్మం సహకారనగర్: మెడిసిన్ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినికి నగరంలోని గోపాలపురానికి చెందిన గొల్లపూడి రాంప్రసాద్ ప్రకటించిన ఆర్థిక సాయాన్ని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా గురువారం అందించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని చదువుకయ్యే ఖర్చును భరిస్తానని రాంప్రసాద్ హామీ ఇచ్చారని, ఈ మేరకు మూడవ సంవత్సరం మెడిసిన్ ఫీజులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అజయ్ కుమార్ రాంప్రసాద్‌ను అభినందించారు.

పార్కుల ఆధునీకరణపై దృష్టి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు పార్కులను ఆధునీకరించేందుకు కేఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య రాజేంద్రనగర్ పార్క్‌ను సందర్శించారు. పార్కులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పార్కుల్లో ఉన్న గ్రంథాలయాల్లో సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. గాంధీపార్క్ గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన సౌకర్యాల కల్పన గురించి అధికారులతో చర్చించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని రావిరిగనర్ సబ్ స్టేషన్ ఎంపీ నగర్, టీఎన్జీవోస్ కాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏడీఈ నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎన్జీవోస్ కాలనీ, ఎంపీ నగర్ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కూసుమంచి: పెరికసింగారం విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పాలేరు ఏఈఈ తావుర్యా ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో జక్కేపల్లి, పెరికసింగారం, గట్టుసింగారం, లోక్యాతండా, గన్యాతండా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆందోళన ఉధృతం చేస్తాం

ఖమ్మం సహకారనగర్: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు అన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మం నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	3
వంకాయ	38		20
బెండకాయ	38	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	54	చుక్కకూర	3
బీర	48		20
దొండ	64	తోటకూర	2
పొట్లకాయ	38		10
చిక్కుడు	58	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	24	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	44		40
క్యారెట్	58	పుదీన	1
క్యాప్సికం	74		25
బీట్‌రూట్	44	–ఖమ్మం వ్యవసాయం	

పారిశుద్ధ్యం మెరుగుపడేలా..

కేఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- సిబ్బందికి జీపీఎస్‌తో కూడిన వాకీటాకీలు
- కొత్తగా 20 స్వచ్ఛ ఆటోలు కొనుగోలు



ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే డివిజన్ల ప్రణాళికలు చేస్తున్న అధికారులు, వాటికి అదనంగా మరికొన్ని కొత్త ప్రతిపాదనలు చేశారు. పారిశుద్ధ్యంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు ఫిర్యాదులు వచ్చిన కొద్ది సమయంలోనే వాటిని పరిష్కరించేలా సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో ఎక్కడ పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా నేరుగా కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సమాచారం ఇచ్చేలా 8333833 696ట టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వారం రోజుల్లో ఈ కంట్రోల్ రూంను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేచ్చేలా చర్యలు చేపట్టారు.

అదనంగా వాహనాలు..

నగరంలో చెత్త సేకరణకు వాహనాలు సరిపోకపోవడంతో ఒక్కో వాహనం రెండు మూడు ట్రిప్పులు వేసినా.. డివిజన్ మొత్తం చెత్త సేకరణ చేసేందుకు రెండు మూడు రోజులు పైగా పడుతుంది. ఇక పలు వాహనాలు మరమ్మతులకు గురై సక్రమంగా పనిచేయడం లేదు. దీంతో కేఎంసీకి మరో 20 స్వచ్ఛ ఆటోలను అదనంగా ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ ఆటోలను కొనుగోలు చేసి, చెత్త సేకరణకు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.

కంట్రోల్ రూమ్ నుండే..

కేఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచే పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పారిశుద్ధ్య వాహనాల కదలికలు తెలుసుకునేలా వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లను ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షిస్తున్నారు. వీటిని పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్‌లో ఓ టీవీని ఏర్పాటు చేశారు. దీంతో పాటు పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు ఓ టోల్ ఫ్రీ నంబర్‌తో కూడిన ఫోన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇక క్షేత్ర స్థాయిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లకు జీపీఎస్‌తో కూడిన వాకీటాకీలను అందజేయనున్నారు. కంట్రోల్ రూంకు నగరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను అక్కడ నుండి వాకీటాకీలతో సిబ్బందికి సమాచారం అందజేస్తారు. ఇలా పారిశుద్ధ్య సమస్యలపై వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.

సమస్యల పరిష్కారానికే కంట్రోల్ రూం..



పారిశుద్ధ్య సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కేఎంసీలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లను ఏర్పాటు చేశాం. ఇక జీపీఎస్‌తో కూడిన వాకీటాకీలను సిబ్బందికి అందజేస్తాం. కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులను సిబ్బందికి బదలాయించి, వెంటనే పరిష్కరించేలా ఆదేశాలు ఇస్తాం. త్వరలోనే కంట్రోల్‌రూమ్‌ను ప్రారంభిస్తాం.

– అభిషేక్ అగస్త్య, కేఎంసీ కమిషనర్

వీడియోల ఘటనపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: మేడ్చల్ సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో వీడియోలు చిత్రీకరణపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మేడ్చల్ శివార్లో ఉన్న సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల బాత్‌రూంలో మూడు నెలల నుంచి పైగా కెమెరాలు పెట్టి అశ్లీల వీడియోలు తీసి, కళాశాలలో సౌకర్యాలు, ఫీజుల అక్రమాల గురించి ప్రశ్నిస్తున్న విద్యార్థినులను ఆ వీడియోలు చూపి బెదిరిస్తూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ పాల్పడుతున్నారని మండిపడ్డారు. యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, నాయకులు రాకేష్ రాజు, ప్రతాప్, నరేష్, గోపి, రోహిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు సన్మానం



వెంకన్నను అభినందిస్తున్న సీపీ

ఖమ్మంక్రైం: ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు బి.వెంకన్నను గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సునీల్ దత్ పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సుశీల్‌సింగ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గిఫ్ట్‌ప్యాక్‌ల పంపిణీ



గిఫ్ట్‌ప్యాక్‌లను అందజేస్తున్న సొసైటీ సభ్యులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ పాండురంగాపురం పాఠశాలలో విద్యార్థులకు గురువారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు గిఫ్ట్‌ప్యాక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.ప్రేమలత, సొసైటీ సిబ్బంది జాన్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బచ్చోడులో క్రికెట్ టోర్నమెంట్

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడులో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సావిత్రీబాయి జయంతిని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: వీరనారీ మణులు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే సావిత్రీ బాయి పూలే జయంతిని జయప్రదం చేయాలని సంఘం అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రా బాయి కోరారు. గురువారం బీకే బజార్ కిమ్స్ ఆస్పత్రి సమీపంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాలు భూక్యా జ్యోతి, కార్యదర్శి స్పందన తదితరులు పాల్గొన్నారు.

మొక్కనాటిన సమ్మయ్య

ఖమ్మంరూరల్: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని రెడ్డిపల్లికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యతో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గ్రహీత, వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వనజీవి గురువారం మొక్క నాటారు. అనంతరం సమ్మయ్యను రామయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కలిసి మొక్కను బహూకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఈ రఘోత్తంరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ చెల్లిక చారి, రమేష్, కొల్లర శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ఈ నెల 6 నుంచి నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు కోరారు. గురువారం స్థానిక రావెళ్ల భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీరెడ్డి, రత్నా నరసింహారావు, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఒగ్గుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వయం ఉపాధిపై శిక్షణ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గట్టయ్యసెంటర్‌లో ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో స్వయం ఉపాధి, వృత్తి నైపుణ్యంపై యువతకు శుక్రవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతున్నాయని లయన్స్ క్లబ్ ఖమ్మం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఏ.రాఘవ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలకు వితరణ



చెక్కు అందజేస్తున్న రాము

ఖమ్మంరూరల్: మండలంలోని ఎం.వెంకటాయపాలెం పాఠశాల అభివృద్ధికి జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ రాము గురువారం రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఫర్నిచర్ కొనుగోలు కోసం, విద్యార్థుల ఆటవస్తువుల కొనుగోలుకు ఈసాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి.విజయలక్ష్మి, డీపీఎస్ ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లాభదాయక పంటలపై దృష్టిపెట్టాలి

కామేపల్లి: రైతులు లాభదాయకమైన పంటలపైనే దృష్టి పెట్టాలని ఏఓ భూక్యా తారాదేవి అన్నారు. మండలంలోని పండితాపురం, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో గురువారం యాసంగి సీజన్‌లో సాగు చేసే ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. మూస ధోరణిలో చేస్తున్న వ్యవసాయ పద్ధతులకు స్వస్తి పలికి, లాభదాయక పంటలపై మక్కువ చూపేలా రైతులు దృష్టి సారించాలని కోరారు. ఏఈఓ జగదీశ్వర్, రైతులు పాల్గొన్నారు.

భక్తరామదాసు జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

నేలకొండపల్లి: భక్తరామదాసు జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని సామాజిక కార్యకర్త వనమద్ది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. స్థానిక రామదాసు మందిరంలో జరిగే ఉత్సవాల్లో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం నివారించాలని, ఉత్సవాల పేరుతో చందాలు వసూలు చేయటం సరికాదన్నారు. వెలుగులోకి వచ్చిన భక్త రామదాసు తొలి విగ్రహం మందిరంలో ప్రతిష్ఠించాలని కోరారు.

ఆహారపు అలవాట్లపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: ఆహార అలవాట్లపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని పలువురు వక్తలు, హార్వెస్ట్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో ఇన్‌ఫాంట్ ఫ్రూట్ డెలివరీ ప్రతినిధులు బ్రైండ్ వర్మాదేవి, ఉదయ భాస్కర్, తమ్మినేని హేమంత్, సొసైటీ డైరెక్టర్లు వనం ప్రదీప్ చక్రవర్తి, విలువల వీరారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న కొమ్ము శ్రీను

తిరుమలాయపాలెం: అర్హులైన రైతులందరికీ రైతుభరోసాతో పాటు రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గోల్‌తండాలో జరిగిన పార్టీ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ రైతుభరోసాలో జాప్యం చేస్తూ అనేక షరతులు పెట్టడమేమిటని ప్రశ్నించారు. రైతులకు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి రావుల విజయపాల్ రెడ్డి, నాయకులు షేక్ ఇమామ్, వెంకటనారాయణ దాసరి మహేందర్, రావుల కరుణాకర్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జబ్బార్ పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి



నారు కట్టలపై పీఎస్‌బీ ద్రావణం చల్లే విధానాన్ని వివరిస్తున్న ఏడీఏ

కూసుమంచి: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులను సాధించాలని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. గురువారం మండలంలోని నాయకన్‌గూడెం, భగవత్‌వీడు గ్రామాల్లో ఆమె వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. భూమిలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. పీఎస్‌బీ ద్రావణంలో వరినారు కట్టలను ముంచి నాటు వేయటంతో భూమిలో భాస్వరం కరిగి మొక్కకు సమపాళ్లలో అందుబాటులోనున్నారు. భాస్వరం మొక్కలకు సక్రమంగా అందినట్లైతే ఎరువుల వినియోగం కూడా తగ్గి ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వాణి, ఏఈఓ సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

నూతన విద్యా సంస్కరణలకు శ్రీకారం



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఈఓ

ఖమ్మంసహకారనగర్: నూతన విద్యా సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నట్లు డీఈఓ సోమశేఖరశర్మ అన్నారు. పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం డీఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యాశాఖ, సంఘాలు సమిష్టిగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అజ్మీర సోమ్లా, రెబ్బ శ్రీనివాసరావు, చిత్తలూరి ప్రసాద్, రత్నకుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, షఫీ విజయ్, అనంత్ కుమార్, జబ్బార్ నరేష్ శేఖరావు, రమణ, రవి కిరణ్, బత్తుల వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్లు..

కూసుమంచి: టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ రాయల వీరస్వామి ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాకయ్య, భద్రూ నాయక్, నాయకులు రాంకోటి, నర్సింహారావు, భాస్కర్, వీరన్న, శివరాం, దేవేందర్, లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి, మదనాచారి, సలీమ, రమణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్..

నేలకొండపల్లి: మండల విద్యా వనరుల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈఓ బి.చక్రపాణి ఆవిష్కరించారు. సంఘం జిల్లా నాయకుడు అరవింద్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తొర్రి గురవయ్య, జ్యోతి, నవాబ్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అయిలు, వేణు, నాగమణి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి బి.వెంగళరావు, రామారావు, గణేష్, రవి, దీనా, రామారావు, వీరబాబు, భాగ్యలక్ష్మి, జ్యోతిర్మయి, వాణిశ్రీ, సరిత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైకల్యాన్ని అధిగమించాలి

నేలకొండపల్లి: వైకల్యాన్ని అధిగమించి స్వశక్తితో ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి శిక్షణ మార్గదర్శి ప్రతినిధి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్, అవసరమైన చేతి కర్రలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌సీ సంస్థ డైరెక్టర్ రాంబాబు, టీటీ జీపీసీ చైర్మన్ చలమయ్య, సీపీఎం మండల కార్యదర్శి కేవీ.రెడ్డి, బొందయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, జానకి రాములు, శ్రీనివాసరావ్ పాల్గొన్నారు.

ఇళ్ల సర్వేపై 'సూపర్ చెకింగ్'



సర్వేలో ఫొటో తీస్తున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ సర్వేను ఎంపీడీఓ యం.యర్రయ్య నిర్వహించారు. గురువారం మండలంలోని తిరుమలాపురం, కొత్తకొత్తూరు, ఆజయ్‌తండా, ముజ్జుగూడెం, ఆనాసాగారం, సదాశివపురం గ్రామాల్లో సూపర్ చెకింగ్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయిన గ్రామాలలో సూపర్ చెక్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కరోజే 80 ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శివ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని పరామర్శ

కూసుమంచి: మండలంలోని జుజ్జుల్‌రావుపేట గ్రామానికి చెందిన వెల్లంపల్లి నాగమ్మ, ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాటికొండ రామారావు ఇటీవల మృతిచెందగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బాధిత కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించారు. పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి తోటకూరి రాజు, జిల్లా కమిటీ సభ్యులు విక్రమ్, నస్యూత రావు, బషీరుద్దీన్, జబ్బార్, ఎర్రబోయిన భారతి, గన్యానాయక్, వెంకటేశ్వర్లు, కర్ణబాబు ఉన్నారు.

శుభాకాంక్షల వెల్లువ

మేయర్, కమిషనర్‌లకు..

ఖమ్మంమయూరిసెంటర్: నగర మేయర్ పునకొల్లు నీరజను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌కు..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం కళాపరిషత్, నెలనెలా వెన్నెల సాంస్కృతిక సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, నెలనెలా వెన్నెల సంస్థ కార్యదర్శి అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రానికి మైకులు, కర్టెన్లు, లైటింగ్ వంటి సౌకర్యాలకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఎస్ఈకి..

ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం (327 యూనియన్) ప్రతినిధులు గురువారం ఖమ్మం ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎ.సురేందర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండపాటి సత్యనారాయణ రెడ్డి, సీతారాం గోపాల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎ.రవికుమార్, కోశాధ్యక్షుడు ఆర్.సత్యనారాయణ, ఖమ్మం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. నాగేంద్రకుమార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మంత్రి శ్రీనివాసరెడ్డికి..

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు తుంబూరు సునీల్‌రెడ్డి, వీఆర్‌ఓలు, నాయకులు, స్కార్లెట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేంద్రరావు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేలకొండపల్లి: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మండలం



ఖమ్మంగాంధీచౌక్: కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాపరిషత్ ప్రతినిధులు



కామేపల్లి: ఎమ్మెల్యేకు నాయకులు..



ఖమ్మంవ్యవసాయం: ఎస్ఈకి ప్రతినిధులు..

లోని అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి తుమ్మలకు..

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాం మండలంలోని మోటాపురం కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు..

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల రాష్ట్రాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు శ్యామ్, ఇల్లెందు ఏఎంసీ డైరెక్టర్ మాలోత్ బాలసింగ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్, సీపీలకు..

ఖమ్మం మామిళ్లగూడెం: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్‌దత్‌ను బీఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ఖమ్మంమయూరిసెంటర్: మేయర్‌కు పూలమొక్కను అందజేస్తున్న కమిషనర్



ఖమ్మం మామిళ్లగూడెం: సీపీ సునీల్‌దత్‌కు లింగాల..



నేలకొండపల్లి: కృష్ణారావుకు స్వీట్ తినిపిస్తున్న మంత్రి